01ATP02F_01ATP02F.qxd 02-01-2026 PM 10:45 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 03 జనవరి 2026 పేజీలు : 04

కందుల కొనగోళ్ల కోసం
రైతుల ఎదురుచూపులు..!

- క్వింటాల్ రూ.8,000 మద్దతు ధర ప్రకటించి ఆలస్యం చేస్తున్న ప్రభుత్వం - మార్కెట్ యార్డు, కల్లాల్లో రాసులు పోసుకొని పడిగాపులు పడుతున్న రైతులు - కర్నాటక రాష్ట్రం రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అమ్ముకొంటున్న మరికొందరు - క్వింటాల్ రూ.7,200 నుండి రూ.7,400 వరకు ధర పలుకుతున్న వైనం - అనంతపురం జిల్లాలో అత్యధింగా 3.38 లక్షల ఎకరాల్లో సాగైన కంది పంట

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త

ప్రభుత్వం కందుల కొనగోళ్లు ప్రారంభించడంలో ఆలస్యం అవుతుండటంతో రైతులకు ఎదురుచూపులు తప్పడంలేదు. ఈ ఏడాది పంట దిగుబడి బాగుండటంతో పెట్టుబడి ఖర్చులు పోనూ లాభపడతామని రైతులు అనుకున్నారు. రైతుల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కందులను కొనగోళు చేపడతామని రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కందుల మద్దతు ధరను క్వింటాల్‌కు 8,000 రూపాయలుగా గత డిసెంబర్ నెలలో ప్రకటించింది. అయితే మద్దతు ధర ప్రకటించి దాదాపు రెండు నెలలు కావస్తున్నా కొనగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో అనేక మంది రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కర్నాటక రాష్ట్రం రాయచూర్ తదితర మార్కెట్లకు వెళ్లి అక్కడ పంటను విక్రయించుకొంటున్నారు. ఉరవకొండ ప్రాంతంలో బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ కందుల ధర 6,800 నుండి 7,200 వరకు పలుకుతోంది. క్వాలిటీ, తేమశాతంతదితర కారణాలతో దళారులు ధరనుతగ్గిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. రాయచూర్ మార్కెట్‌లో శుక్రవారం క్వింటాల్ కందులు 7,200నుంచి 7,400 రూపాయలు పలుకగా వెంటనేడబ్బులు చెల్లిస్తుండటంతో రైతులు అక్కడి క్యూ కడుతున్నారు.

ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోని కందుల నిల్వ

వివరాల్లోకి వెళితే... బహిరంగా మార్కెట్‌లో కందుల ధర రోజురోజుకూ పైపైకి ఎగబాకుతుండటంతో గత ఏడాది ఖరీఫ్ పంట కాలంలో రైతులు జిల్లాలో 3,38,566.72 లక్షల ఎకరాల్లో కంది పంటను సాగు చేశారు. ఉరవకొండ డివిజినల్‌లోని నాలుగు మండలాల్లో అత్యధికంగా ఈ ఏడాది 1,25,719.12 ఎకరాల్లో కంది పంటను సాగు చేశారు. ఇందులో గుంతకల్లు మండలంలో 35,080.30 ఎకరాలు, ఉరవకొండ మండలంలో 19,082.27 ఎకరాలు, విడపనకల్లు మండలంలో 54,236.46 ఎకరాలు, వజ్రకరూరు మండలంలో 17,320.09 ఎకరాల్లో పంట సాగైంది. అయితే ప్రకృతి అనుకూలించడంతో పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా ఎకరాకు గరిష్టంగా 5 నుండి 8 క్వింటాళ్ల వరకు వచ్చింది. బహిరంగ మార్కెట్‌లో కందుల ధర కి ్వంటాల్ 6,800 రూపాయల నుండి 7,200 రూపాయల వరకు ధర ఉండటంతో ఎకరాకు పంట పెట్టుబడికైన ఖర్చు దాదాపు 18,000 రూపాయలు పోనూ ఎంత లేదన్నా 30,000 రూపాయలకు తక్కువ కాకుండా ఆదాయం వస్తుందని సంతోషపడ్డారు. పంటను కోసి నూర్పిడి చేసి కొందరు రైతులు ఇళ్లకు, మరికొందరు మార్కెట్ యార్డుకు, ఇంకొందరు కల్లాల్లోనే ఆరబెట్టుకొంటున్నారు. ఈక్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనగోళ్లు చేపడుతామని క్వింటాల్ కందికు మద్దతు ధరను రూ.8,000గా ప్రకటించి రైతు సేవా కేంద్రాల్లో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గత డిసెంబర్ నెలలో సూచించడంతో రైతులు సంతోష పడ్డారు. ఇప్పటివరకు 7,000 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా నేటి వరకు కూడా కొనగోళు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో కొందరు రైతులు మంచి ధర పలుకుతున్న కర్నాటక రాష్ట్ర రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ క్వింటాల్ కందులను తేమశాతం, నాణ్యతను బట్టి 7,200 రూపాయల నుంచి 7,400 రూపాయల వరకు విక్రయించి స్పాట్‌లోనే డబ్బులు తీసుకొంటుండటంతో రైతులందరూ అక్కడికే క్యూ కడుతున్నారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా కందుల కొనగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతున్నారు. రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ పంట విక్రయించాలంటే ఒక క్వింటాల్‌కు రూ.300 ఖర్చు వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పండుగ తరువాత కొనగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం:

పండుగ తరువాత కందుల కొనగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేశ్వరి 'ప్రభాతవార్త'కు తెలిపారు. ట్రాన్స్‌పోర్టు టెండర్ల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందన్నారు. జిల్లాలోని 30 మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున కొనగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సర్వం సిద్ధం చేశామన్నారు. కందులను ప్రభుత్వం ప్రకటించిన 8,000 రూపాయలు మద్దతు ధరకు విక్రయించడానికిగాను జిల్లాలో 7,000 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు.

యల్లనూరులో దాడులు, ప్రతిదాడులు

- 20 మంది తెదేపా, 13 మంది వైకాపా వర్గీయులపై కేసులు - వైసీపీ కార్యకర్తలకు వైసీపీ అధినేత జగన్ పరామర్శ

- దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమన్న ఆలూరు - దాడులు చూస్తుంటే మాకే భయమేస్తోందన్న శైలజానాథ్

గురువారం యల్లనూరులో పోలీసుల ఎదుటే చోటు చేసుకున్న దాడులు, సీఐ,ఎస్సైలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, శింగనమల వైసీపీ ఇన్‌ఛార్జి శైలజానాథ్

తాడిపత్రి, జనవరి 2, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ పరిధిలోని యల్లనూరులో గురువారం జరిగిన దాడులు ప్రతి దాడులకు సంబంధించి ఇరువర్గాలకు చెందిన 33 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం నూతన సంవత్సర వేడుకలను వేదికగా చేసుకొని తెదేపా, వైకాపా నాయకులు, కార్యకర్తలు పరస్పరం దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో యల్లనూరు మండల కేంద్రం రణరంగంగా మారిన విషయం విదితమే. తాము నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటుంటే హాజరైన ఓ కార్యకర్త ఇంటి మీదికి తెదేపా నాయకులు, కార్యకర్తలు దాడికి వెళ్లారని, అది తెలుసుకొని వెన్నపూసపల్లి నుంచి యల్లనూరుకు వస్తుంటే తనపై తెదేపా నాయకులు దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మిగతా 2 లో...

ఘటనపై మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం ఆసుపత్రిలో తెదేపా కార్యకర్తలతో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

భూ రీ సర్వే చేసిన గ్రామాల రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేసిన మంత్రి

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో శుక్రవారం మంజునాథ కళ్యాణ మండపంలో భూ రీ సర్వే చేసిన గ్రామాలకు పట్టాదారు పాసుపుస్తకాలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంత బాబు ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. గుండ్లపల్లి గ్రామంలో 600 మంది రైతులకు గాను 544 పాసుపుస్తకాలను పంపిణీ చేశామని, ఆవులన్న గ్రామానికి 515కుగాను 487 పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తూ పాస్‌పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పాసుపుస్తకాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. రీ సర్వే చేసిన భూములకు ఏమైనా సందేశాలు ఉంటే హెల్ప్‌లైన్ నెంబర్ 8143679222 ఫోన్ చేస్తే సమాధానాలు తెలియజేస్తారని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవా ద్వారా 3,800 కోట్లు కాలువ పనులు వెడల్పు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉరవకొండకు, కళ్యాణదుర్గంకు, రాయదుర్గం కాలువలకు పనులు కూడా మొదలు పెట్టారని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధులతో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ముందజలో ఉంటుందని తెలిపారు. 72 అర్జీలను ప్రజల నుంచి తీసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. మండలంలో రీ సర్వే చేసే గ్రామాల వారికి కూడా త్వరలో పట్టాదారు పాసుపుస్తకాలు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ ఆనంద్, తహశీల్దారు అనిల్‌కుమార్, నాయకులు పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, ప్రసాద్, రాధకృష్ణ, సునీల్, దేవప్ప, రమేష్, ఓబుళేసు, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కూటమి పాలన..

- అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశాం .. - పాస్ బుక్ లపై రాజముద్రతో రైతులకు ఎంతో మేలు .. - జగన్ ప్రచార యావతో రైతులు, భూ యజమానులు ఇబ్బందుల పాలు ..- జగన్ అంటేనే కుంభకోణాలు .. - రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలే లక్ష్యం - నాగినాయన చెరువులో నూతన పాస్‌బుక్‌లు పంపిణీ చేసిన మంత్రి సవిత

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత , పాస్ పుస్తకం మహిళకు అందజేస్తున్న మంత్రి సవిత

సోమందేపల్లి జనవరి 2 ప్రభాతవార్త

పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. ప్రచార యావతో పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుంభకోణాలంటేనే జగన్ అని తీవ్రంగా మండిపడ్డారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూమి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన మిగతా 2 లో...

కదిరిలో గంజాయి విక్రయిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

- నింధితులను రోడ్డుపై ఊరేగిస్తూ స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు - నలుగురు అరెస్టు వారి నుంచి కెజి గంజాయి స్వాధీనం - మీడియాకు వివరాలు వెల్లడించిన శివనారాయణస్వామి

గంజాయి విక్రయిస్తున్న నింధితులను పట్టణంలో ఊరేగిస్తూ తీసుకెళ్తున్న పోలీసులు ,మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ శివనారాయణస్వామి

కదిరి, జనవరి 2 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో గంజాయి విక్రయించడం, అక్రమ రవాణా చేయడంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నింధితులను శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఊరేగిస్తూ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ శివనారాయణస్వామి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తూ సేవిస్తున్నారన్న వచ్చిన సమాచారం మేరకు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అనుమాన స్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారి నుంచి ఒక కెజి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని నల్లగుట్ట వీధికి చెందిన బి.ఆంజినేయులు నాయక్, డి.పవన్‌కుమార్, సాకే సూరి అనే ముగ్గురు నింధితుల నుంచి ఒక్కొక్కరి నుంచి 400 గ్రాములు చొప్పున 1.200కెజిలు స్వాధీనం చేసుకున్నామని, చాకలి ఆదినారాయణ గంజాయి సేవిస్తూ పట్టబడిన సందర్భంలో అతనిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. పట్టుబడిన ముగ్గురు నింధితులు గంజాయి అక్రమంగా కొనుగోలు చేయడం, రవాణా చేయడం, విక్రయించినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు.

గత ఆరు నెలల నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి కదిరి పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో యువకులకు అధిక ధరలకు విక్రయిస్తున్నా రన్నారు. ఈ కేసులో ముగ్గురు నింధితులపై, గంజాయి సేవిస్తున్న వ్యక్తి, గంజాయి సేవించే అలవాటు ఉన్న మరో 10 మంది యువకులపై కేసులు నమోదు చేశామన్నారు. అలాగే మరో 15 మంది నింధితులను వేర్వేరు సందర్భాల్లో మత్తు పదార్థాలు సేవించినట్లు తమ దృష్టికి రావడంతో వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు డిఎస్పీ తెలిపారు. కదిరి సబ్ డివిజన్‌లో గంజాయి విక్రయించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని ఎంతటి వారైనా ఉపేక్షించమని డిఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వేదికలో సందడిగా నూతన సంవత్సర శుభాకాంక్షల వేడుకలు

- ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు, బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు - అధికారులు కూటమి నాయకుల సందడితో కిటకిటలాడిన ప్రజా వేదిక

- జర్నలిస్టులకు డైరీలు పంపిణీ పలు అంశాలపై ప్రత్యేక చర్చ

ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఉద్యోగులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం జనవరి 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ప్రజావేదికలో ప్రజల అభిమానం సురగున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు అందుబాటులో ఉన్నారన్న సమాచారంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున వివిధ శాఖల అధికారులు, మండలాలు గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తరలి రావడంతో ప్రజావేదిక సందడిగా కిటకిటలాడింది. వివిధ శాఖల అధికారులు శాలువాలు బొకేలు జ్ఞాపకాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ మండలాలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన నాయకులు కార్యకర్తలు పోటీపడి తమ అభిమాన నాయకుడికి సాలువలు కప్పి పూలదండలు వేసి కరచాలనముతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే సంఘం ప్రతినిధులు రవి, లింగప్రసాద్, తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు శాలువాతో మిగతా 2 లో...

ఆశయం మంచిదే.... ఆచరణలో ఏదీ...!..

- రూ. 26.46 లక్షలతో నీటి తొట్టెలు నిర్మాణం....

- వృధాగా మూగజీవాల నీటి తొట్టెలు...

- వేసవికాలంకు వినియోగంలోకి తెస్తారని ఆశలు

ధర్మవరం అర్బన్ జనవరి 2, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలకు దప్పిక తీర్చాలని సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెలు నిర్మాణానికి రూ. 35 లక్షలు వెచ్చించి శ్రీకారం చుట్టారు. ఆశయం మంచిదే... కానీ క్షేత్ర స్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్టెలు వృధాగా మారాయి. నిర్మాణం చేసిన వాటికి కనీసం నీటి కుళాయిలు కూడా ఏర్పాటు చేయడం లేదు. కొన్ని తొట్టెలను ప్రణాళిక బద్ధంగా చేయకుం డా...బిల్లులు కోసమే పనులు చేసినట్లు పనులను బట్టి తెలుస్తుంది. వృధాగా మారిన ఆ శాఖ అధికారులు చూసి చూడనట్లు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. మూగజీవాల లెక్కలు ఇలా ధర్మవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో పశు వైద్యాధికారుల 20202024 మిగతా 2 లో...

నీటి వసతి పంచాయతీ వారు కల్పించాలి: సుధాకర్, ఏపీవో,

ధర్మవరం 20 గ్రామ పంచాయతీల్లో మూగజీవాలకు 66 తాగునీటి తొట్టెలు నిర్మాణం చేశాము. వీటికి పంచాయతీ కార్యదర్శులు కొళాయి వసతి కల్పించాలి. నీటి కొళాయి వసతి లేని వాటిని ఎంపీడీవో దృష్టికి సమస్యను వివరిస్తాను.

పోలీస్ పహారాలో బళ్లారి పట్టణం

గుంపు ఘర్షణ, కాల్పులు, ఘటన స్థలాల్లో పోలీస్ సీనియర్ అధికారులు , సిబ్బంది ఉన్నారు

బళ్ళారి జనవరి 02 ప్రభాతవార్త:

బ్యానర్లు కట్టే విషయంలో జరిగిన గ్రూపు ఘర్షణతో చెలరేగిన బళ్లారిలో పరిస్థితి పోలీస్ అదుపులో ఉంది. మరిన్ని పోలీసు కానిస్టేబుళ్లను మోహరించి కర్ఫ్యూ విధించారు. రేపు బళ్లారిలో జరగనున్న వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బ్యానర్లు కట్టే విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి మద్దతుదారుల మధ్య నిన్న గ్రూపు ఘర్షణ జరిగింది. పరిస్థితిని నియంత్రించడానికి పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సన్నిహితుడు సతీష్ రెడ్డి వ్యక్తిగత అంగరక్షకులు కూడా కాల్పులు జరపడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఈ కాల్పుల్లో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి మృతి చెందాడు. దీని కారణంగా, బళ్లారి నగరం అంతటా ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. నిన్న రాత్రి పోలీసులు నిషేధాజ్ఞలు విధించి పరిస్థితిని స్తంభింపజేశారు. బళ్లారిలో నేడు పరిస్థితి అదుపులో ఉంది మరియు నిషేధాజ్ఞను పొడిగించారు. బళ్లారికి అదనపు పోలీసు బలగాలను పిలిపించి, పోలీసులను అప్రమత్తం చేశారు. ఐజీపీ రవికాంత్ గౌడ సహా సీనియర్ పోలీసు అధికారులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. నిన్నటి అల్లరిమూక ఘర్షణలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సన్నిహితుడు సతీష్ రెడ్డి కూడా తీవ్రంగా గాయపడి, తదుపరి చికిత్స కోసం బెంగళూరులోని అపోలో ఆసుపత్రిలో చేరారు. తుపాకీ కాల్పులకు గురైన కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి పోస్ట్ మార్టం పరీక్షను బళ్లారిలోని కిమ్స్ ఆసుపత్రిలో నిర్వహించారు మరియు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. ఐజీపీ రవికాంత్ గౌడ ఆసుపత్రిని సందర్శించి బళ్లారి పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, చిన్నాయన కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్ రెడ్డి కూడా పోస్ట్ మార్టం పరీక్ష నిర్వహించిన ఆసుపత్రిని సందర్శించి కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోస్ట్ మార్టం పరీక్ష తర్వాత, మృతదేహాన్ని మృతుడి రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అప్పగించారు. మృతుడు రాజశేఖర్ రెడ్డి తన తండ్రి జనార్ధన్ రెడ్డికి మిగతా 4 లో...

ప్రజా వేదికలో సందడిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు వేడుకలు

జర్నలిస్టులతో ప్రత్యేక సమావేశం అయిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

మొదటిపేజీ తరువాయి... సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు డైరీల పంపిణీ : ఈ సందర్భంగా నియోజకవర్గం జర్నలిస్టులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ఆర్సి కంపెనీ ముద్రించిన డైరీలను పంపిణీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సాగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి చెప్పడంలో జర్నలిస్టులది కీలకపాత్రని అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు బడుగు బలిహీన వర్గాలకు చెందిన ప్రజలు పడుతున్న బాధలను నివారించేందుకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న పరిస్థితులను పత్రికలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తన అభివృద్ధి యజ్ఞానికి ఆటంకం కలిగించే వారి వైఖరి పట్ల విజ్ఞతతో ఉండాలని సూచించారు.

ఆశయం మంచిదే.... ఆచరణలో ఏదీ...!..

మొదటిపేజీ తరువాయి... ఏడాది గణాంకాల లెక్క ప్రకారం పాడి పశువులు 7735, గేదెలు 2753, గొర్రెలు 1,37,172, మేకలు 11,974 లు ఉన్నాయి. వీటికి నీటివస్తే కల్పించాలని భావంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి తొట్టెలు నిర్మాణానికి శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేశారు. 66 నీటి తొట్టెలకు... రూ. 20.46 లక్షలుధర్మవరం మండలం 20 గ్రామపంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మూగజీవాలకు తాగునీటి తొట్టెలు 66 నిర్మాణం చేశారు. ఒక్కొక్క తొట్టెకు నిర్మాణం చేయడానికి రూ. 31,000 చొప్పున ఖర్చు చేసినట్లు ఆ శాఖ అధికారులు రికార్డులు చెబుతున్నాయి. ఈ లెక్కన 66 నీటి తొట్టెలను నిర్మాణం చేయడానికి రూ. 20.46 లక్షలు నిధులు ఖర్చు చేశారు. పథకం బాగుంది...పనితీరు ఏది..? రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తినప్పుడు మూగజీవాలకు దప్పిక తీర్చాలని లక్ష్యముతో చేసిన పథకం బాగుంది. కానీ క్షేత్రస్థాయిలో పనితీరు అధ్వానంగా మారింది. నాసిరకంగా నిర్మాణం చేయడంతో పాటు.. మూగ జీవాలు వంగి నీరు తాగేందుకు అవకాశం లేకుండా నిర్మాణం చేసినట్లు గొర్రెల కాపర్లు వ్యక్తం చేస్తున్నారు. నీటి కుళాయిలు లేక వృధా గా మారాయి.. పల్లెల్లో నిర్మాణం చేసిన మూగజీవాల నీటి తొట్టెలకు తాగునీటి వసతి కల్పించలేదు. దీంతో రూ లక్షలు వెచ్చించి నిర్మించిన తాగునీటి తొట్టెలు వృధాగా మారాయి. పంచాయతీ శాఖ అధికారులు నీటి వసతి కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిపై వారు శ్రద్ధ వహించడం లేదని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాగే కొనసాగితే ప్రజాధనం వృధాగా మారే పరిస్థితి ఉంది. మూగజీవాలు నీటి దప్పిక తీరక అవస్థలు పడే అవకాశం ఉంది.

యల్లనూరులో దాడులు, ప్రతిదాడులు

మొదటిపేజీ తరువాయి... జడ్పీటీసీ సభ్యులు భోగాతి ప్రతాప్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న యల్లనూరులో అలజడి రేపడానికి వస్తున్నారా అంటూ భోగాతి ప్రతాప్‌రెడ్డిని అడ్డుకునే ప్రయత్నంలో వాగ్వాదానికి దిగినట్లు తెదేపా వర్గీయులు చెబుతున్నారు. ఈ కారణాలను సాకుగా చూపుతూ ఇరువర్గాలు రాళ్లు, గాజు సీసాలు విసురుకుంటూ కర్రలతో పరస్పరం దాడులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాలకు చెందిన 12 మందికి తీవ్రగాయాలవగా తెదేపా వర్గీయులను అనంతపురానికి, వైసీపీ వర్గీయులను పులివెందుల ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పులివెందుల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. భోగాతి ప్రతాప్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసినట్లు, దాడికి గల కారణాలను విచారించినట్లు తెలిసింది. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని, బాధిత కుటుంబాలకు వైసీపీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చినట్లు వైసీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారం ఉందని అహంకారం ప్రదర్శిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, సంఘటన జరిగిన తీరును చూస్తుంటే మాకే భయమేస్తోందని మాజీ మంత్రి, శింగనమల వైసీపీ ఇన్‌ఛార్జి శైలజానాథ్ తెలిపారు. చరవాణిలో చిత్రీకరించిన తెదేపా నాయకుల దాడి దృశ్యాలను ఆయన పోలీసు అధికారులకు చూపిస్తూ ఇంత దౌర్జన్యం ఏమిటని ప్రశ్నించారు. తెదేపా నాయకులు దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని, రానున్న రోజుల్లో చట్టపరిధిలోనే ప్రసుత్తం తెదేపా నాయకులు చేస్తున్న దౌర్జన్యాలకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. అనంతపురంలో చికిత్స పొందుతున్న తెదేపా వర్గీయులను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు తెదేపా వర్గీయులు 20 మందిపైనా, వైసీపీ వర్గీయులు 13 మందిపైనా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కూటమి పాలన..

మొదటిపేజీ తరువాయి... చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీల్లో భాగంగా పట్టాదారు పాస్ బుక్ లపై జగన్ ఫొటో తొలగించి, రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రను ముద్రించి, నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామన్నారు. పాస్ బుక్ లపై జగన్ ఫొటో ఉండడంతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇపుడా ఇబ్బందులన్నీ తొలగిపోయాయన్నారు. జిల్లాలో 31,368 మంది రైతులకు నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. జగన్ అంటేనే కుంభకోణాలుజగన్ అయిదేళ్ల అసమర్థ, ప్రచార యావ పాలనలో ప్రజాధనం దుర్వినియోగమైందని మంత్రి సవిత మండిపడ్డారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా తన బొమ్మలు, ప్రభుత్వ కార్యాలయాలపైనా వైసీపీ రంగులు వేసుకుని ప్రజల సొమ్మును ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. జగన్, ఆయన పార్టీ నాయకులు యథేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. జగన్ అంటేనే కుంభకోణాలని విమర్శించారు. ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి జగన్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, ఆయన, వైసీపీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, జగన్ బెదిరింపుకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలుఅంతకుముందు నూతన పాస్ బుక్ ల పంపిణీ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, రీ సర్వే తప్పుల తడకగా సాగడం వల్ల భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్ ల పేరుతో భూ సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నామన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి కావడం వల్ల జిల్లాకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీలు విశేష కృషి చేస్తున్నారని కొనియాడుతూ, వారితో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు అధికారులు కూడా సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, భారీ సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

జె.వి.ఎస్ జ్ఞాపకార్థం అయ్యప్ప లకు అన్నదానం

ఆహారం వడ్డిస్తున్న అనిల్ కుమార్

హిందూపురం జనవరి 2 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గ సీనియర్ నాయకులు దివంగత జె.ఇ. వెంకటస్వామి జ్ఞాప కార్థం శుక్రవారం అయ్యప్పలకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరు రోడ్ లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జేవీఎస్ తనయుడు మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మాలాధారణ చేసిన భక్తులకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ చైర్మన్ అయిన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అనిల్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

కొత్తపాళ్యం శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు

మడకశిర జనవరి 02 ప్రభాతవార్త;

శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు చేయిస్తున్న గోవిందరాజు

హుండి సొమ్మును లెక్కిస్తున్న భక్తులు

మడకశిర నియోజకవర్గం రోళ్ల మండల పరిధిలోని కొత్తపాళ్యంలో వెలసిన శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయవ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజు శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోవిందరాజు ఆధ్వర్యంలో స్వామి వారి హుండీలను లెక్కించారు. గోవిందరాజు మాట్లాడుతూ హుండీలను ప్రతి మూడు నెలలకొకసారి లెక్కిస్తామని ఈసారి వైకుంఠ ఏకాదశితో కలిపి ఈసారి శ్రీవారి ఆదాయం రూపాయలు 3,80,000లు అని తెలిపారు. ఈసంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున గత సంవత్సరం కంటే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజు కుమారుడు తరుణ్ రాజు, బిజేపి నాయకుడు సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, బిజేపి నాయకుడు లెంకప్ప, న్యాయవాది బి.కె.మురళీకృష్ణ, వాల్మీకి గంగాధర్, దొడ్డరంగేగౌడు, దివాకర్, అర్చకులు శేషాద్రి స్వామి, ప్రకాష్, శీనప్ప, హనుమంతు, మంజునాథ్ తదితర భక్తాదులు పాల్గొన్నారు.

వార్త దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పలువురు

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తున్న వార్త

గుమ్మఘట్ట జనవరి 02 ప్రభాతవార్త.

వార్త దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎస్సై, ఎంపిడిఓ, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్

నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని ప్రభాత వార్తకు పలువురు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు వార్త దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్ ను గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు, ఎంపిడిఓ జయరాములు ఏపిఓ సూరేష్ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ వార్త విలేకరి ఓబుళేష్,చేతుల మీదుగా గురువారం 2026 జనవరి రెండో తేదీన ఆవిష్కరించారు. మాట్లాడుతూ వార్త దినపత్రిక నిజాన్ని నిర్భయంగా ప్రచురణ సంస్థ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా వార్త దినపత్రిక ప్రతిరోజు పాఠకులకు అందుబాటులో ఉంటూ నూతన సంవత్సరానికి 2026 కు రూపొందించిన నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందిందని ప్రశంసించారు. ప్రజలలో అవగాహన కల్పించడంలో, సమాజహిత కార్యక్రమాలకు దోహదపడేలా క్యాలెండర్ ఉండటం అభినందనీయమని అన్నారు. ఈసంధర్భంగా వార్తప్రతినిధి క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రశంసించినవారికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట వార్త విలేకరి ఓబుళేష్,గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు, ఎంపిడిఓ జయరాములు,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ ఏపిఓ సూరేష్, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఎం ఆర్ పి ఎస్ రాయదుర్గం తాలుకా అధ్యక్షులు గలగల శ్రీనివాసులు,గుమ్మఘట్ట మండలం అధ్యక్షులు కోనాపురం సత్యన్న,గుమ్మఘట్ట పోలీసులు అనిల్, గంగాధర,ఏఓ హనుమంతు, మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు దుర్గాప్రసాద్,మధు లింగరాజు, రంగారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జింక అడ్డు రావటంతో అదుపుతప్పిన ద్విచక్ర వాహనం..

గాయాల పాలైన ఇద్దరు యువకులు

బాధితులను పరామర్శించిన గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి గోపాల్ నాయక్

శెట్టూరు, జనవరి 02 ప్రభాతవార్త

బాధితులను పరామర్శిస్తున్న అధికారులు నాయకులు

ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జింక అడ్డు రావడంతో వాహనం అదుపు తప్పి గిరిజన యువకులు గాయపడ్డారని ఫారెస్ట్ సెక్షన్ అధికారి మల్లికార్జున తెలిపారు. మండల పరిధిలోని మాకొడికి గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజన యువకులు రవి నాయక్ రాజు నాయక్ లు శుక్రవారం శెట్టూరు నుండి మాకొడికి గ్రామానికి మధ్యాహ్నం 2:10గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అకస్మాత్తుగా జింక అడ్డు రావడంతో వాహనం అదుపు తప్పి ఆ ఇద్దరు యువకులు ప్రమాదానికి గురయ్యారు.108సహాయంతో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో రవి నాయక్ అనే యువకిడి ఎడమకంటికి బలమైన దెబ్బ తగల్నటతోఅనంతపురం పావని ఆసుపత్రికి తరలించారన్నారు. విషయం తెలుసుకున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు గోపాల్ నాయక్ ఆ యువకులను పరామర్శించిమెరుగైన వైద్యచికిత్సలు అందించాలని సిబ్బందికి తెలియజేసారు.అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని అందించటానికికృషి చేస్తామని ఫారెస్ట్ సెక్షన్ అధికారి మల్లికార్జున తెలిపారు.

తిమ్మాపురం జడ్పీ పాఠశాలలో ఆగని చోరీలు

ఉపాధ్యాయుల గదిని దుండగులు ధ్వంసం చేసిన దృశ్యం

కంబదూరు, జనవరి 2, ప్రభాతవార్త

కంబదూరు మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఉపాధ్యాయులు ఉండే గది తలుపులు పగలగొట్టి, పలు వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు విలువైన స్టడీ మెటీరియల్ ను ఎత్తుకెళ్లినట్లు పాఠశాల సిబ్బంది శుక్రవారం మీడియాకు తెలిపారు. గతంలో కూడా పాఠశాలలో వేలాది రూపాయిలు విలువచేసే కంప్యూటర్లు చోరీకి గురైనట్లు తెలుస్తోంది . పోలీసులు రాత్రి సమయంలో గస్తీ నిర్వహించి చోరీలకు పాల్పడుతున్న దుండగులను పట్టుకోవాలని పాఠశాల సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయమై కంబదూరు పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బెనేకల్ గ్రామంలో నాలుగో విడత భూ రీసర్వే ప్రారంభం

కణేకల్ జనవరి2 ప్రభాతవార్త

భూ రీసర్వే నిర్వహిస్తున్న దృశ్యం

కనేకల్ మండలం బెనేకల్ గ్రామంలో నాలుగో విడత భూ రీసర్వే కార్యక్రమం అధికారికంగా శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం భూ రీసర్వేను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.భూ రీసర్వే నిర్వహణ సమయంలో రైతులు తమ పొలాల్లో హాజరై, రెవెన్యూ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ భూముల సరిహద్దులను స్వయంగా నిర్ధారించుకోవాలని అధికారులు సూచించారు. ఈవిధంగా చేయడంవల్ల భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా స్పష్టతఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెనేకల్ వీఆర్వో ఆదినారాయణ , సర్వేయర్లు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు. భూరికార్డుల శుద్ధి,సరిహద్దుల ఖచ్చితనిర్ధారణ ద్వారా రైతులకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

పట్టాదారు పాస్ పుస్తకాల అందజేస్తున్న తహసిల్దార్ ప్రజా ప్రతినిధులు

ధర్మవరం రూరల్ జనవరి 2 ప్రభాతవార్త

అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని గొట్లూరు సొసైటీ అధ్యక్షులు మేకల రామాంజనేయులు తెలిపారు శుక్రవారం ధర్మవరం మండలం తుమ్మల గ్రామంలో రైతు సేవలో ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా రైతులందరికీ గోట్లూరు సొసైటీ అధ్యక్షులతో పాటు తహసిల్దార్ సురేష్ చేతుల మీదుగా ఉచితంగా ప్రభుత్వం అందించిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో రైతులను అనేక ఇబ్బందులు గురి చేశారన్నారు. బిందు, తుంపర సేద్య పరికరాలు అందించకుండా నిర్లక్ష్యం చేసినట్లు మండిపడ్డారు. రైతులు అధిక ధరలతో కొనుగోలు చేసి ఆధునిక పరికరాలను పొలాల్లో వేసుకున్నట్లు గుర్తు చేశారు. చంద్రన్న పాలన రాగానే రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు అందించి రైతన్నకు భరోసాగా నిలిచిందన్నారు. వైఎస్ఆర్సిపి వ్యవస్థాపకుడు జగన్మోహన్ రెడ్డి చిత్రంతో కూడిన పట్టాదార పాసుపుస్తకాలు మార్పు చేసి...ఈ ప్రభుత్వం ఉచితంగా రాజముద్ర తో పాసు పుస్తకాలు ముద్రించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులను మోస చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించి ఇప్పటికే రెండు విడతలగా రాష్ట్రప్రభుత్వం 10000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 4000 రూపాయలు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఫ్రీ ఓల్డ్ పేరుతో ఎస్సీ ఎస్టి రైతుల భూములను జగనన్న లేఅవుట్లకు తక్కువ డబ్బులతో తీసుకుని వైసీపీ నాయకులు ఎక్కువ డబ్బులు ప్రభుత్వంతో తీసుకున్నారని ఆరోపించారు. వారసత్వంగా వస్తున్న భూమికి వారసులకి కేవలం 100 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయాలని రైతుకు భారంతగ్గించాలని ఈ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్బుగా చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ధరల నియంత్రణ చేసి రైతుకు మేలు చేసే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. కాబట్టి రైతులందరూ ఈ ప్రభుత్వానికి చంద్ర బాబు నాయుడు కి అండగా ఉండాలని గొట్లూరు సింగల్‌విండో చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గొట్లు రుశ్రీనివాసులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నారని రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాసుబుక్కులు తీసుకొని ఇంకా అనేక రకాలుగా రైతుకు అందిస్తున్న ప్రోత్సాకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరుకున్నారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ గంగమ్మ వీఆర్వో ప్రసాద్ తుమ్మల తెలుగుదేశం నాయకులు నరసింహారెడ్డి, పోతుల నాగేపల్లి ఆదినారాయణ, శ్రీనివాసులు,నరేష్, పాల్గొన్నారు.

తాగునీటి కోసం మహిళల ఆందోళన

గుడిబండ జనవరి 02 ప్రభాతవార్త

సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో గత ఆరు నెలలుగా తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సచివాలయం వద్ద ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత ఆరు నెలలుగా తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని. గ్రామానికి సంబంధించిన త్రాగునీటి పథకానికి చెందిన బోర్లలో సమృద్ధిగా నీరున్నా కూడా ఆ బోర్లలోకి పూర్తిస్థాయిలో పైపులు దించకపోవడంతో తాగునీటిసమస్య తలెత్తిందని తెలిపారు.ఎన్నిసార్లు తాగునీటిసమస్య ఏర్పడినా అటు సర్పంచ్ గాని ఇటు అధికారులు గానీ పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించేందుకు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఈ విషయంలో వారు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించమని అడిగితే ఒకరిపై ఒకరు నెపం నెట్టుతూ కాలం వెళ్ళదీస్తున్నారని దీంతో గ్రామంలో గత ఆరు నెలలుగా తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని వాపోయారు.దీంతో గ్రామపంచాయతీ కార్యదర్శి పరిపూర్ణాచారి మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించి వెనుతిరిగారు.

ఆడబిడ్డల ఆరోగ్య రక్షణే చంద్రబాబు లక్ష్యం

మహిళలు సఖి సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాయదుర్గం మహిళలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

రాయదుర్గం జనవరి 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోఆడబిడ్డల ఆరోగ్య రక్షణ చంద్రబాబు ప్రథమ లక్ష్యం అని మహిళల ఆరోగ్య సంరక్షణ, పరిరక్షణ కోసం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సఖిసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని మహిళామణులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. మెప్మా ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన "సఖి సురక్ష" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలనుఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతిమహిళకు రూ.5లక్షలవరకు విలువైన ఆరోగ్యసేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఇటీవలకాలంలో క్యాన్సర్‌లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. వ్యాధిలక్షణాలను ముందేగుర్తించి నిపుణుల సలహామేరకు వైద్యం చేయించుకుంటే ఆ వ్యాధి నుండి బయటపడి ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని సూచించారు. మహిళలకు ఉచితవైద్య పరీక్షలు నిర్వహింపచేయాలన్న ఉదేశ్యంతోనే ప్రభుత్వం సుఖీ సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు సత్యకుమార్,నారాయణలుఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా జీవించాలన్న లక్ష్యంతో ఈఉచితవైద్య పరీక్షాకేంద్రాలు నిర్వహింపచేయటం జరుగుతోందన్నారు. మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహిస్తుండగా... రాయదుర్గంలో వెయ్యిమందికి నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వైద్యపరీక్షలకు హాజరయ్యేమహిళలు ఎటువంటి దాపరికం లేకుండా వారివారి ఆరోగ్య సమస్యలు, రోగ లక్షణాలు, బాధలు వైద్యనిపుణులకు తెలియజేయాలన్నారు. అప్పుడే ఎటువంటి వైద్య సహాయం అవసరము నిపుణులు నిర్ధారించడానికి వీలవుతుందన్నారు. స్థానిక వైద్య పరీక్షల్లో బయటపడ్డ ప్రాథమిక లక్షణాల ఆధారంగా అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. తదుపరి అనంతపురంలో నిర్వహించే వైద్య పరీక్షల్లో అవసరమైన వారికి వ్యాధి లక్షణాలను బట్టి మెరుగైన ఆసుపత్రులలో ఉచిత చికిత్స అందిస్తామన్

.అగ్రహారం పొలాల ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు..ఆర్డీఓకు వినతి

: విచారణ చేసి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్

వెంచర్లుగా మారుతున్న పేదల భూములు.

గార్లదిన్నె, జనవరి 02,ప్రభాతవార్త: అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని అగ్రహారం పొలాలలో ఉన్న ప్రభుత్వ భూములు, ఖరీప్ భూములు మరియు దేవాలయ భూములు అక్రమంగా ఆక్రమించబడు తున్నాయని ఆరోపిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఆర్డీఓకు వినతి పత్రం అందజే శారు .గ్రామంలోని పేదలకు చెందవల సిన ఈ భూములను కొందరు పెద్ద భూస్వాములు మరియు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఆక్రమించుకుని వెంచర్లు వేసి స్వంత ఆస్తులుగా మార్చుకున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా కల్లూరు స్టేట్ బ్యాంక్ పరిసర ప్రాంతాలలోని అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయం ప్రక్కన సర్వే నంబర్లు 47, 48, 49, 55, 56, 57, 75, 76, 77, 85, 86, 102, 103, 107, 108, 109, 117, 118లలో ఈ అక్రమాలు జరిగినట్లు వివరించారు.ఇందులో కొన్ని భూములు దేవాలయాలకు చెందినవిగా రికార్డుల్లో ఉన్నప్పటికీ, వాటిలోనూ అక్రమంగా వెంచర్లు వేసేందుకు సర్వేలు కోరినట్లు సమాచారం ఉందన్నారు. పై భూములన్నీ ప్రభుత్వానికి చెందినవే కావడంతో ప్రైవేట్ వ్యక్తులకు ఎలాంటి హక్కులు కల్పించరాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆర్డీఓను కోరుతూ, సంబంధిత సర్వే నంబర్లలోని భూములపై తక్షణమే సమగ్ర విచా రణ జరిపించి అక్రమ ఆక్రమణలను తొలగించి భూములను ప్రభుత్వ స్వాధీ నం చేసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి..ఎంపీపీ

బుక్కరాయసముద్రం జనవరి 2 ప్రభాతవార్త

ఆసుపత్రికి వచ్చేరోగులకు మెరుగైన వైద్య సేవలు అంది ంచాలని ఎంపీపీ దాసరి సునీత అన్నారు.శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్ర ంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఆసుపత్రిలోని కాన్పుల గదిని ఆవరణంను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూడా లన్నారు.అనంతరం గత సమావేశంలో తీర్మానించిన పనులు జరిగినటువంటి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కన్వీనర్ వైద్యాదికారి స్వాతిలక్ష్మి మాట్లడుతూ రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనలో సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైద్యాదికారి తెహరున్నిష,ఆయుష్ వైద్యాదికారి రాజశేఖర్,కమిటి సభ్యులు మన్నేరి కొండమ్మపరమేష్,డిప్యూటీ ఎంపీడివో సుకన్య,సిహెచ్ఓ మెహన్‌రావు,సీనియర్ అసిస్టెంట్ నాగరాజు,ఉమా, ఫార్మ సిస్ట్ మహబూబ్, పిహెచ్ఎన్ సుజాత,నాగలక్ష్మి,సత్యనారాయనశాస్త్రి తదితిరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీల ద్వారా పార్టీ బలోపేతం మండల అధ్యక్షులు

గ్రామ కమిటీల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త

గ్రామ కమిటీల ద్వారానే వైసీపీ పార్టీ బలోపేతం అవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని బుక్కరాయసముద్రం-3 గ్రామ కమిటి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రియతమ నాయకులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన గ్రామకమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది .బుక్కరా యసముద్రం -3, గ్రామ అధ్యక్షుడుగ బుల్లే రాజశేఖర్,ప్రధాన కార్యదర్శులు కె.రాజారెడ్డి, వి.హరేంద్ర, ఎస్.నూర్, ఎం.గౌరప్ప,కేశవరెడ్డి తోపాటు కార్యదర్శులు 6మంది కార్యదర్శులు, యూత్,విద్యార్థి,మైనార్టీ,¯ôతువిభా గం, మహిళ విబాగల అనుబందాలతో కమిటీ ఏర్పాటుచేశారు. అనంతరం రేగడికొత్తూరు గ్రామంలో కూడ గ్రామ కమిటీని నియమించారు. గ్రామ అధ్యక్షులుగా అరవింద్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శులుగ తిరుపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి ని ఎన్నుకున్నారు.వారితోపాటు గ్రామ కమిటీలో 15 మంది వివిధ విభాగనుండి ఎన్నకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బయపరెడ్డి,బుల్లే రాజా,శేషానందరెడ్డి, రాజారెడ్డి, పటాన్‌భాషా,కప్పలసూరి, హరి,బాబాఫ కృద్దీన్, తదితిరులు పాల్గొన్నారు.

అద్భుత భౌలింగ్‌తో రాణించిన చక్రిక

- ఆంధ్ర జట్టు గెలుపులో కీలక పాత్ర

అనంత క్రీడాకారిణి చక్రిక

అనంతపురంసిటీ, జనవరి 2 ప్రభాతవార్త

నాగపూర్ వేదికగా జరుగుతున్న ఆంధ్ర అండర్-15 బాలికల జట్టులో అనంతపురం క్రీడాకారిణి చక్రిక అద్భుత భౌలింగ్‌తో రాణించి ఆంధ్ర జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించింది. నాగపూర్ వేదికగా ఏసిఏ గుజరాత్ జట్ల మధ్య అండర్-15 బాలికల క్రికెట్ మ్యాచ్ శుక్రవారం జరిగింది. ఇందులో గుజరాత్ జట్టు 31.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 94 పరుగులు సాధించింది. ఆంధ్ర జట్టులో అనంతపురంకు చెందిన చక్రిక 4.5 ఓవర్లు భౌలింగ్ చేసి కేవలం 8 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు సాధించి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆంధ్ర బాలికల జట్టు 10.4 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా కోల్పో కుండా 95 పరుగులు సాధించి, 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించిన చక్రికను ఏడిసిఏ కార్యవర్గం అభినందించింది.

ప్రజా సమస్యల ప్రస్తావన జరిగేనా

-నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

జిల్లా పరిషత్ కార్యాలయం

అనంతపురంసిటీ, జనవరి 2 ప్రభాతవార్త

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా జిల్లా అభివృద్ధిలో కీలకమైన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం జరగనుంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నారు. సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారు. అదే విధంగా స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని కూడా శనివారం తొలుత నిర్వహించనున్నారు. ఎంతో కీలకమైన స్టాండింగ్ కమిటీ సర్వ సభ్య సమావే శాలు ఒకే రోజు జరగనుండటంతో ప్రజా సమస్యల ప్రస్తావన జరిగేనా అని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధుల తోపా టు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జడ్పి సిఈఓ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన అమర్

అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త

ఎస్‌జిఎఫ్ అండర్-19 పోటీలలో సత్తాచాటి జాతీయ జట్టుకు అమర్ ఎంపికయ్యారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న అమర్ గుంటూరు జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19 పోటీలలో సత్తా చాటారు. దీంతో మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లో ఈ నెల 6 నుంచి 9వ వరకు జరగనున్న 69వ జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్ర జట్టు తరుపున అమర్ పాల్గొననున్నారు. జాతీయ జట్టుకు ఎంపికైన అమర్‌ను డిఇవిఓ వెంకటరమణ నాయక్, జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ తదితరులు అభినందించారు.

ఆయా శాఖలు అందించే సేవలలో మరింత సానుకూల ప్రజా దృక్పథం పెంపొందేలా అధికారులు చర్యలు - కలెక్టర్ ఓ.ఆనంద్

వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 02 ప్రభాతవార్త

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ కేసులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్ సంబంధిత స్పెషల్ సీస్‌లు, కార్యదర్శులు తదితర ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లతో రెవెన్యూ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేసి పర్యవేక్షించాలని డిఆర్ఓని ఆదేశించారు. రైల్వే అండర్ పాస్ లు, రైల్వే లెవెల్ క్రాసింగ్స్ సంబంధించిన పనులు వేగవంతం చేసేందుకు రైల్వే అధికారులతో, సంబంధిత రెవెన్యూ అధికారులతో వాట్స్‌అప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వివరాల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సానుకూల ప్రజా దృక్పథం మెరుగుపడేలా ఆయా శాఖల అధికారులు మరింత మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏ ఆపద వచ్చినా అండగా నేనుంటా : జేసి ప్రభాకర్‌రెడ్డి

బాధితులను పరామర్శిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన గొడవల్లో గాయపడిన వారిని జేసి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించిన ఏ ఆదప వచ్చినా అండగా నేనుంటానని అభయమిచ్చారు. వివరాల మేరకు..యల్లనూరు మండలం యల్లనూరు గ్రామంలో నూతన సంవత్సర వేడుక సంధర్భంగా వైస్సార్సీపీ, టిడిపి కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. ఈ సంఘటనలో గాయపడిన టీడీపీ నాయకులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం తాడ¯పత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వారిని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని సూచించి, ఏ ఆపద వచ్చిన అండగా నేనుంటా అని ఆయన అభయమిచ్చారు.

ఎస్కేయూ అనుబంధ అంతర్ కళాశాల క్రికెట్ టోర్నమెంట్

మాట్లాడుతున్న కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 05-09 వరకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8:30 గంటలకు ఆర్డీటీ స్టేడియం లో ఈ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను ఎస్కేయూ సౌత్ జోన్ జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన ఎస్కెయూ అనుబంధ కళాశాలల విద్యార్థులు తమ జట్టు యొక్క పూర్తి వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఇమెయిల్ ఐడిలో నమోదు చేయించుకో వాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, వ్యాయమ అధ్యాప కులు యమ్.శ్రీని వాసులు నాయక్, యమ్.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మక చిత్రం వనవీర

అనంతపురం కల్చరల్, జనవరి 2 ప్రభాతవార్త

సామాజిక న్యాయం కోసం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం కోసం, ఒక సామాజిక బాధ్యత, స్పృహతో తీసిన వనవీర చిత్రం సందేశాత్మకంగా ఉందని చిత్ర నిర్మాత చవ్వా అంకిత్‌రెడ్డి తండ్రి చవ్వా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఈ చిత్రంలో తొలి పరిచయంగా హీరో అవినాష్ నటన అద్భుతంగా ఉందని, ఒక మంచి సినిమా తీశారని, తనకు బాగా నచ్చిందన్నారు. అలాగే తన కుమారుడు చవ్వా అంకిత్‌రెడ్డి కూడా తొలిసారిగా నిర్మాతగా వ్యవహరించారన్నారు. హీరో అవినాష్, తన కుమారుడు, మిగిలిన వారు చిన్ననాటి మిత్రులని, వీరంతా కలిసి¯వనవీర్ణ చిత్రీకరించడం సంతోషకరమన్నారు. ఉన్నత పోలీసు అధికారి కొడుకు, బెంగళూరు ఐ ఏ ఎం పూర్తి చేసిన హీరో అవినాష్ తొలి ప్రయత్నంలో బాగా నటించారని, ఈ చిత్రం జనవరి 1వ తేదీన నూతన సంవత్సర కానుకగా విడుదల చేశారని, చిత్రసీమలోని పెద్దల ఆశీస్సులతో చిత్రీకరించిన ఈ సినిమా అన్ని వర్గాల వారు ఆదరిస్తారన్నారు. సందేశాత్మకంగా చిత్రీకరించిన ఈ వనవీర చిత్రం ప్రజలకు నచ్చుతుందని, కావున ప్రజలందరూ ఆదరించి విజయవంతం చేయాలని చవ్వా రాజశేఖరరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

రిలియన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌కి ఎంపికైన మహ్మద్ గౌస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం రాజనీతి శాస్త్రం చదువుతున్న మహ్మద్‌గౌస్ రిలియన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌కి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ అభినందనలు తెలియజేస్తూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి రిలియన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌కి ఎంపిక కావడం చాలా గర్వకారణమని దీనికి సహాయ సహకారాలు అందించి, ప్రోత్సహించిన రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా.జయలక్ష్మి, అధ్యాపకులు సూగప్ప, శేషారెడ్డి, రామాంజినేయులు అచ్యుతానంద, ఈశ్వర్‌రెడ్డిని అభినందించారు.

శాస్త్రీయ ఆలోచన లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డా.గేయనంద్

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో

జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు నాయకులు శాస్త్రీ ఆలోచన లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గే యానంద్ తెలియజేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంగమేస్‌నగర్‌లోని జెవివి ఆఫీస్‌లో క్యాలెండర్ ఆవిష్క రణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలంటే దాని పట్ల అవగా హన చాలా అవసరమని ఆ లక్ష్యంతో పనిచేసినప్పుడే అది సాధ్యమవు తుం దని అన్నారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. మార్పు విద్యార్థుల నుండే మొదలవ్వాలని అందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలలో జెవివి క్యాలెండర్ తప్పక ఉండేలా చూడాలని ఆయన తెలియజేశారు. అనంతరం జెవివి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్క ర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, నగర అధ్యక్ష కార్యదర్శులు కె.ఎన్. ఎస్.ప్రసాద్ రెడ్డి, ఎస్.తిరుపాలు, నాయకులు ఎం.రామిరెడ్డి, ఎ.ప్రసాద్ ఎస్.లక్ష్మినారాయణ, కె.రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దండు శ్రీనివాసులు

పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న గోరంట్ల మారుతినాయుడు

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాల స్థానంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను శుక్రవారం నుంచి ప్రారంభిం చారు. అందులో భాగంగా మండల పరిదిలోని కర్ణాటక పల్లి, బుడ్డేపల్లి గ్రామాల్లో శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ పెరవలి గోరంట్ల మారుతినాయుడు ఆధ్వర్యంలో పట్టాదా రు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శేషారెడ్డి, రీ సర్వే డిటి నారాయణస్వామి, రాష్ట్ర నాయూబ్రా హ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి నాయకులు దాసరి గంగాధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బండి పరుశురామ్, పట్నం నగేష్, చిన్న జలాలపురం సుధాకర్, గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈగా జె.మోసెస్

కదిరి, జనవరి 2 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా విద్యుత్ సూపర్డెంట్ ఇంజనీర్ (ఎస్ఇ)గా జె.మోసెస్‌ను నియమిస్తూ ఆ శాఖ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఎస్ఇగా విధులు నిర్వహిస్తున్న కొమ్ము సంపత్ కుమార్ చీఫ్ ఇంజనీర్ (సిఇ)గా పదోన్నతి రావడంతో ఆయన స్థానంలో తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ ఎస్ఇగా విధులు నిర్వహిస్తున్న జె.మోసెస్‌ను సత్యసాయి జిల్లా ఎస్ఇగా నియమించారు. ఈయన శనివారం బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆ శాఖ అధికారుల సమాచారం.

పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతపల్లి గ్రామాలలోని చెరువులకు నీరివ్వండి

జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో

పుట్లూరు మండలంలోని సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు సాగు నీరు అందించా లని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మని కోరారు. శుక్రవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణ స్వామిలు మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలో రైతులకు ప్రస్తుతం తీవ్రసాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. పుట్లూరు మండలంలోని పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతపల్లి గ్రామాల లోని చెరువులతో పాటు ఎల్లనూరు మండలంలోని బొప్పేపల్లి చెరువులకు సుబ్బరాయసాగర్ ప్రాజెక్టు ద్వారా తగినంత సాగు త్రాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి రామాంజనేయులు, జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నీలపాల రామకృష్ణ, రైతు సంఘం పుట్లూరు మండలం అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, నాయకులు పూలరంగడు, సంజీవ రాయుడు, నాగరాజు నాయక్, గోపాల్ నాయక్, రామంజి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ,ఎమ్మెల్యేకుశుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ అధికారులు.

ఎంపీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

అనంతపురం రూరల్ , జనవరి 02 ప్రభాతవార్త:నూతన సంవత్సరం సందర్భంగా పంచాయతీ అధికారులు ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు,శ్రీధర్ రావు, పంచాయతీ కార్యదర్శులు యు. హిదయాతుల్లా, సర్దార్ వలి,, రఘురాం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లను వారి నివాసనికి వెళ్లి కలిసి నూతనసం వత్సరశుభాకాంక్షలను తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ, ఎమ్మెల్యే కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపి సుఖ సంతోషాలతో విలసిల్లాలని సకాలంలో వర్షాలు కురవాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి శుభాలు జరగాలని ఎంపీ, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అలాగే ఆయా శాఖాధికారులు ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధికమించి సత్ఫలితాలను సాధిస్తూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని అధికారులకు ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యే ను కలిసిన వారు విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామాగ్రిని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉప్పరపల్లిలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం.

రోడ్లు ఇరువైపులా కార్మికులతో శుభ్రం చేయిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 02 ప్రభాతవార్త : ప్రతి గ్రామ పంచాయతీలో 4 వ తేదీ వరకు స్పెషల్ సానిటేషన్ కార్యక్రమం నిర్వహించి గ్రామాలలో ఇటువంటి పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలని కమీషనర్, డీపీవో, ఎంపీడీఓ, డిప్యూటీఎంపీడీ ఓఆదేశించడంతో వారి ఆదేశాలు మేరకు స్పెషల్ సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిది లో గల టీవీ టవర్ దగ్గర నుంచి పంగల్ రోడ్డు వరకు, రోడ్డుకి ఇరువైపులా ప్లాస్టిక్, చెత్త తొలగించి, ఎన్ హెచ్చు రోడ్డు ను క్లీన్ చేయించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శతకవుల ఆత్మీయ సత్కారానికి ఆహ్వానం

అనంతపురం సప్తగిరి సర్కిల్, జనవరి 2. ప్రభాతవార్త మూఢ నమ్మకాలను ప్రశ్నిస్తూ నీతిని బోధించిన తెలుగు సాహిత్యంలో గొప్ప ప్రజా కవి సంఘసంస్కర్త విశ్వకవి యోగివేమన జయంతి సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని ఎస్.ఎల్.ఎన్ ఫంక్షన్ హాల్ నందు యువకవుల ప్రోత్సాహం కోసం శతకవుల ఆత్మీయ సత్కారానికి కవులందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి తెలిపారు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ముఖ్యంగా అనంతపురం ఉమ్మడి జిల్లా కవులందరూ పాల్గొనాలని ఈనెల 5వ తేదీ లోపల ప్రముఖ రచయిత నరెద్దుల రాజారెడ్డి గోరంట్ల సెల్ 96660 16636 వివరాలు తెలిపి మీ పేరు నమోదు చేసుకోవాలని కోరుచున్నాము కవులకు సాహితీ ప్రముఖులు స్థానిక పుర ప్రముఖుల చేత కవులకు శాలువతో సత్కరించి చక్కటి జ్ఞాపకను ప్రశంసా పత్రంను అందజేయబడును ఈ కార్యక్రమానికి కార్యనిర్వాహకులుగా పుర ప్రముఖులు జీఎంఎస్ గ్యాలరీ అధినేత సురేష్, సుధాకర్ రెడ్డి మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవి స్వామి ప్రముఖ రచయితలు షమీవుల్లా నరెద్దుల రాజారెడ

చంద్రబాబు పాలనపై అన్నదాతల్లో సంతృప్తి

రైతన్నకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం జనవరి 2 ప్రభాతవార్త

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనపై రైతుల్లో సంపూర్ణ సంతృప్తి కనిపిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని 74 ఉడేగోళం గ్రామంలో శుక్రవారం చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రైతుకు విత్తు నుండి పంట ఉత్పత్తుల అమ్మకం వరకు ప్రతి దశలోనూ అన్నదాతకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. దాంతో చంద్రబాబు సుపరిపాలన పట్ల రైతులు సంపూర్ణ విశ్వాసం, భరోసాతో ఉన్నారన్నారు. తమ సొంత భూమిపై పరిపూర్ణమైన హక్కు కల్పిస్తూ రాజముద్రతో ముద్రింపబడ్డ పట్టాదారు పాసు పుస్తకాన్ని అందిస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ భూమి మీ హక్కు పేరుతో జగన్ ప్రభుత్వం గ్రామాల్లో అల్లకల్లోలం సృష్టించిందని ధ్వజమెత్తారు. రీ సర్వే పేరుతో ఒకరి సర్వే నెంబర్లను మరొకరి పేర్లపై ఎక్కించడం, సరిహద్దులు మార్చి వేయడం తో రైతాంగానికి నిద్రలేకుండా చేసిందన్నారు. మరోవైపు పట్టాదారు పాసు పుస్తకాల్లో రైతు ఫోటోలను కాకుండా ముఖ్యమంత్రి జగన్ ఫోటోలను ముద్రించి మరింత భయపెట్టిందన్నారు. తమ భూమిపై హక్కు కోల్పోవాలేమోనన్న భయాందోళన పరిస్థితిని సృష్టించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చీకటి జీవోను రద్దుచేసి రైతుల్లో భరోసా నింపిందన్నారు. రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. తాజాగా ఎటువంటి రాజకీయ వాసన లేనటువంటి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో ఎవరి ఫోటోలు ఉండవని, కేవలం భూమి హక్కుదారుడి పేరు, అతనికి సంబంధించిన వివరాలు మాత్రమే ఉంటాయన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో త్వరగా పూర్తిచేసి సంబంధిత రైతులకు పాస్ పుస్తకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. తొలి విడతగా రాయదుర్గం నియోజ ్వర్గ వ్యాప్తంగా 19 వేల పాస్ పుస్తకాలు పంపిణీ చేయను న్నట్లు చెప్పారు. గ్రామాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయ న్నారు. అన్నదమ్ములు, రక్తసంబంధీకుల మధ్య సఖ్యత లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. విభేదాలు తలెత్త డంతో భూమి హక్కు నిర్ధారణ విషయంలో చాలా సమయం పడుతుందన్నారు. ఆస్తుల పంపకాల్లో ఎవరికి వారు గొడవలు పడుతూ కోర్టుకు వెళుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయ న్నారు. కేసులు పెండింగ్లో ఉన్నాయన్న ఉద్దేశంతో సొంత భూములు సహితం సాగు చేసుకోలేకపోతున్నారన్నారు. కుటుంబ, గ్రామపెద్ద మనుషుల సమక్షంలో కూర్చొని భూ వివాదాలను మీకు మీరే వీలైనంత వరకు ప్రశాంతంగా పరిష్కరించుకోవాలన్నారు. కోర్టుకు వెళ్లడం వల్ల ఇరువురికి ప్రయోజనం ఉండదన్న విషయాన్ని గుర్తించాలని రైతులకు కాలవ విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం కోసం పరితపిస్తున్న కూటమి ప్రభుత్వానికి రైతులు అన్నదండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం, గురు సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ పటిష్టంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 9 వరకు జిల్లాలోని డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులు సిబ్బంది అందరూ ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని నూతనంగా ప్రభుత్వం నుంచి క్యూఆర్ కోడ్ తో వచ్చిన రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం సాయంత్రం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, ప్రజా సానుకూల అవగాహన, రైల్వే లెవెల్ క్రాసింగ్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మోర్య భరద్వాజ్ లు వీసీలో పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, రెవిన్యూ శాఖ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలన్నారు. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలు, వివి ధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సేవలపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, వైద్య సేవలు పటిష్టంగా అమలు చేసి, ప్రజలలో సంతృప్త స్థాయి పెరిగేలా బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఆసుపత్రులలో వైద్యుల హాజరు శాతం, అలాగే ఆసుపత్రి లోపల వెలు పల మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ ఉండేలా కృషి చేయాలి అన్నారు. దేవాల యాలలో దర్శనాలు, క్యూలైన్లు, ప్రసాదాలు నాణ్యతలో ప్రజల సం తృప్తి స్థాయి అందుకునేలా చర్యలు తీసుకోవాల న్నారు. అనంతరం వీసీ ద్వారా సమీక్షించిన అంశాలలో లక్ష్యాల మేరకు ఆయా శాఖల ద్వారా ప్రగతి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబ ంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జెసి

ప్రజలు ఇచ్చిన అర్జీలపై నిర్లక్ష్యం చేయొద్దు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, జనవరి 02, ప్రభాతవార్త

ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి స్థానిక అధికారులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమస్యలపై ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందన్నారు.

ప్రజల అర్జీలపై ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దనీ అధికారులకు హెచ్చరించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజల మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు అర్హులకు అందే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమ లో టిడిపి మండల కన్వీనర్లు ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికా రులు, రెవిన్యు, విద్యుత్ ,వ్యవ సాయం, గ్రామీణాభివృద్ధి, వెలు గు ఐసీడీఎస్, ఉపాధి హామీ ఇతర శాఖల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రజా సమస్యలు పరిష్కరించడమే మా ప్రాధాన్యత : ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం రూరల్, జనవరి 02 ప్రభాతవార్త:

ప్రజా దర్బార్లో ప్రజలు ఇచ్చే అర్జీకి తాము పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొ న్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఎమ్మెల్యేతో తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఆయన ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పరిష్కారించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 765అర్జీలు రాగా.. ఇందులో 644 సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. మరో 87అర్జీల పరిష్కారం కోసం అధికారులు పని చేస్తున్నారన్నారు. ప్రతి శుక్రవారం తాము అందుబాటులో ఉంటామని.. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమతో చెప్ప వచ్చన్నారు. ప్రజలకు బాధ్యతగా పని చేయడమే తమ మొదటి ప్రాధాన్యత అన్నారు. 2019 లో వైసీపీ అధికారంలోకి రాగానే టీడీపీ సానుభూతిపరులకు సంబంధించిన పింఛన్లు ఇతర ప్రభుత్వ పథకాలు రద్దు చేశారన్నారు. దీనిపై ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కారం చూపలేద న్నారు. కానీ తాము అధికారంలో వచ్చిన వెంటనే వీటిని మళ్లీ పునరుద్ధరిస్తు న్నామన్నారు. రాష్ట్రంతో పాటు అర్బన్ నియో జకవర్గం లో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీల పై చేశారన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని.. విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఎంతో మంది పరిశ్రమల స్థాపన కోసం ముం దు కొచ్చారన్నారు. 16లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంద ్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరుగుతోందని.. ఇప్పటికే 130కోట్ల రూపాయలతో అభి వృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 30ఏళ్లుగా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న డంపింగ్ యార్డులో చెత్తను క్లియర్ చేసి అక్కడ పార్కు ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శియు. హిదయాతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

స్టేట్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్లో జాతీయస్థాయి పోటీకి ఎంపిక

రొద్దం. జనవరి 2 ప్రభాతవార్త.

రొద్దం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ పాఠశాల కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు వరసిద్ధి వినాయక సేవా సమితి సభ్యులు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్లో అగ్రికల్చర్ విభాగంలో 10వ తరగతి విద్యార్థులు హర్షిని అనుష్క అజయ్ కుమార్ ఆదర్శ రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉందని విద్యార్థులను ప్రోత్సహించిన ఎంఈఓ లు అరవింద్ జయ భాస్కర్లు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనారాయణమ్మలను సన్మానించడం జరిగింది రాబోవు రోజుల్లో మరింత ఉన్న త స్థాయికి ఎదిగి చదివిన పాఠ శాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో రవిశంకర్ వేణు గోపాల్ కేతీ పవన్ కుమార్ శ్రీ రామాం జనేయులు లింగమయ్య ఏంతిప్పేస్వామి రాజు పవన్ చిరంజీవి రాజేష్ లు పాల్గొన్నారు

టీచర్లను సన్మానిస్తున్న వరసిద్ధి వినాయక సేవా సమితి సభ్యులు

ప్రతిరోజు పిల్లలకు పులిహోరే...??

ఆయాను నిలదీసిన తల్లిదండ్రులు - సెంటర్లో నిత్యవసర సరుకులు నిల్

పప్పుచారు చేయ్యరని తల్లిదండ్రులు యంపిడిఓకు ఫిర్యాదు

ఆత్మకూరు, జనవరి 2 ప్రభాతవార్త

చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికా హారంతో పాటు ప్రాథమిక విద్య అందించేం దుకు, శిశు,ప్రసూతి మరణాలు తగ్గించడంలో బలవ ర్ధకమైన పోషకాహారం అందజేయడంలో అంగన్వాడీ సెంటర్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. అయితే ఏ లక్ష్యంతో ప్రభుత్వం అంగన్ వాడీలను ఏర్పాటు చేసిందో అది పూర్తిస్థాయిలో నెరవేరడం లేదనే విమర్శలు వినిపిసు ్తన్నాయి. దీనికి పూర్తి బాధ్యత అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసే అధికారులైనా సూపర్వైజరు, సిడిపిఓలు వహించాల్సి ఉంటుందని పిల్లల తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని భగత్సింగ్ కాలనీలో గల అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు సరిగా భోజనం పెట్టడం లేదని, ప్రతి రోజు పిల్ల లకు పులహోర మాత్రమే వండిపెడు తున్నారని, వండిన ఆహార లో ఉప్పు, కారం సరిగా లేకుండా వండుతు న్నారని తల్లిదం డ్రులు ఆవేదన వ్యక్తప రిచారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే సమస్యల ను గుర్తించా ల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికా రులైన సూపర్వైజర్లు, సిడిపిఓల పర్యవేక్షణ లోపం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తల్లిదండ్రులు మండిపడ్డా రు. వీరు అంగన్వాడీ సెంటర్లను సరిగా తనిఖీ చేయకపోవడం, అంగన్వాడీ సిబ్బం దికు అధికారులకు ఉన్న సన్నిహితం కారణంగా అంగన్వాడీ కార్యకర్త లు ఏమి చేసిన, చేయకపోయిన వారిపై చర్యలు తీసుకొనే వారు లేకపోవ డంతో పిల్లలకు, గర్భిణీలకు పంపిణీ చేయ వలసిన వస్తువులు అందడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపించారు. సెంటర్లో జరుగుతున్న విషయాన్ని ఎంపిడిఓ లక్ష్మినరసింహ దృష్టికి పిల్లల తల్లిదం డ్రులు తెలియజేయగా వెంటనేస్పందించి ఎంపిడిఓ భగత్సింగ్ కాలనీలో గల అంగన్వాడీ సెంటర్ను తనిఖీ చేశారు .ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్ర దలు సెంటర్ నందు జరుగు తున్న అక్రమాలను, పిల్లలు, గర్భిణీల పట్లు అంగన్వా డీ సిబ్బంది చూసుతున్న నిర్లక్ష్యాన్ని ,ప్రతిరోజు పిల్లలకు పులిహోర అన్నం పెడుతు న్నారని, నెలలో ఏ రోజు పప్పు చారు చేస్తారో తెలియడం లేదని, ఉప్పు ,కారం ప్రక్కన ఉన్న ఇంటివాళ్లతో తెచ్చుకొని చేస్తారని తెలిపారు .ప్రభుత్వం అందిం చే సరుకులు ఏమైతున్నాయని, ఎక్కడి వెలుతు న్నాయని ప్రశ్నించారు. సెంటర్ నందు కేవ లం పులిహోర అన్నం చేయడానికి వేలకు వేలు రూపాయలు నిధులెం దుకని, కూరగాయలు ఏ రోజు కొన సందర్భమే లేదని ఎంపిడిఓ తెలుపుతూ అంగన్వాడీ టీచరుపై మండిప డ్డారు. టీచర్ ఏది చెయ్యమంటే అ ఆహారం చేస్తానని ఆయా తెలిపారు. శ్రీలత అనే మహిళకు గర్భవతిగా ఉన్నప్పుడు ఏ బలవర్ధికమైన ఆహారం అందించ లేదని ఎంపిడిఓ దృష్టికి తీసుకొచ్చారు .అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యవైకరితో విధులు నిర్వహిస్తుందని, అంగన్వాడీ అధికారులు, అంగన్వాడీ టీచర్లు కుమ్మకై పిల్లలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. జనవరి 1 తేదిన అన్ని గ్రామాల్లో సెంటర్ విధులు నిర్వహిస్తే ఈ సెంటర్ నిర్వమించలేదని తెలిపారు. ప్రభుత్వం పిల్లలకు ఇచ్చిన ఆట వస్తువులు సద్వినియోగం చేయక మూలన పడేచారని మండిపడ్డారు. తల్లిదండ్రుల చెప్పిన విషయాలు విన్న ఎంపిడిఓ మీరు చెప్పిన విషయాలను సంబంధిత అధికారులకు తెలియ జేస్తానని, శనివారం సంబంధిత ఆధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారం చేసుకుందామని, తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఎంపిడిఓ లక్ష్మినరసింహ తల్లిదండ్రులకు తెలిపారు.



పిల్లలకు వండిన పులిహోర అన్నం

ఎంపిడిఓకు ఫిర్యాదు చేస్తున్న భగత్సింగ్కాలనీ ప్రజలు

అంగన్వాడీ కిట్లు సరిగా అందలేదని ఎంపిడిఓకు తెలుపున్న మహిళ

వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాగానే కూటమి నాయకులు చేసిన అక్రమాలకు తగిన మూల్యం తప్పదు - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలో టిడిపి నాయకులు చేతిలో గాయపడిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జడ్పిటిసి భోగాతి ప్రతాప్రెడ్డిని, ఆ పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై దాడి చేసింది టిడిపి నాయకులేనని, ఆధారాలలో స్పష్టంగా కనిపిస్తున్నా వారిపై చర్యలు శూన్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తూ భయబ్రాంతుల పాలనకు కూటమి శ్రీకారం చుట్టిందన్నారు. టిడిపి దాడిని దాచిపెట్టి వైఎస్ఆర్సిపి నేతలపై కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. అధికార దుర్వినియోగానికి, దాడుల రాజకీయానికి, వైఎస్ఆర్సిపి మౌనంగా ఉండదని టిడిపి దౌర్జన్య కాండకు వత్తాసుపలుకుతున్న పోలీసు వ్యవస్థ పునరాలోచించుకోవాలన్నారు.

: భోగాతి ప్రతాప్రెడ్డిని పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

మాట్లాడుతున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి

ఇసుక దోపిడిని అడ్డుకున్నందుకే దాడులు

- యల్లనూరు ప్రశాంతతను భంగం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

చిత్రావతి నదిలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిడిపి నాయకులను అడ్డుకున్నందుకే వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా వనరులను కాపాడాలన్న ఉద్దేశ్యంతో ఫిర్యాదు చేయడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కార్యకర్తల చేతిలో గాయపడిన యల్లనూరు జడ్పిటిసి భోగాతి ప్రతా ప్రెడ్డిని, వెన్నపూస పల్లి గ్రామానికి వెళ్లి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యల్లనూరులో నడి రో డ్డుపై దౌర్జన్యానికి దిగిన ఘటనలు ఉద్రిక్తతను పెంచాయని, కార్లను అడ్డం గా నిలిపి కర్రలతో దాడులు చేయడం వంటి దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలతో గ్రామం మొత్తం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. అనంతరం నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి పోలీస్స్టేషన్కు వెళ్లి సిఐతో మాట్లాడుతూ.. యల్లనూరు మండలం ప్రశాం తంగా ఉండాలంటే పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడులకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి దాడులు మరోసారి జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

దాడిలో గాయపడ్డ భోగాతి ప్రతాప్ రెడ్డిని పరామర్శిస్తున్న సాకే శైలజానాథ్

పోలీసు అధికారులతో మాట్లా డుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

బ్రిడ్జ్-25 కార్యక్రమంలో పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ప్రతిష్టాత్మక అవార్డు

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో

డిసెంబర్ 30 వ తేదీన విజయవాడలో నిర్వహించిన బ్రిడ్జ్-25 జాతీయ స్థాయి కార్యక్రమంలో ఐబిఎం స్కిల్స్ బిల్డ్ ప్రోగ్రామ్ను ఐసిటి అకాడమీ సహకారంతో విజయవంతంగా నిర్వహించినందుకు గాను పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురంకు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఈ కార్యక్రమానికి పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం తరఫున కళాశాల ప్రతినిధిగా ఐసిటి అకాడమీ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎస్పిఓసి) వహీదా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు కళాశాల తరఫున ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును జేఎన్టీయూ కాకినాడ ఉపకులపతి, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా.మధు మూర్తి, అకాడమీ సీఈఓ శ్రీ శ్రీకాంత్, అకాడమీ స్టేట్ హెడ్ డా.దినకర్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా ఐబిఎం స్కిల్స్ బిల్డ్ వంటి నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కళాశాలలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి అవార్డులు కళాశాల శిక్షణా ప్రమాణాలకు లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ..

పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశ్రమ – విద్యా రంగాల మధ్య వారధిగా నిలుస్తూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ అవార్డు కళాశాల సమిష్టి కృషికి ఫలితమని అన్నారు. ఈ అవార్డు అందుకున్న సంద ర్భంగా కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దీప్తి జోర్డానా, ఏవో డాక్టర్ మనోహర్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ భాను కిరణ్తో పాటు కళాశాల అధ్యాపక బృందం మిస్ వహీదా ని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ గుర్తింపు పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రతిష్టను మరింత పెంచిందని ప్రశంసించారు. విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానమైన నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భవిష్యత్తులో కూడా ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయనుందని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

అవార్డు అందుకుంటున్న పీవీకేకే ఐటి తరఫున ఐసిటి అకాడమీ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎస్పిఓసి) వహీదా

జనాలకేదీ..జవాబుదారీ..! పడకేసిన పల్లెపాలన : ప్రజలకు తప్పని ప్రదక్షిణ

ఖాలీగా దర్శనమిస్తున్న ఎంపీడీవో కార్యాలయం

తాళం తెరచుకోని డిప్యూటీ ఎంపీడీవో కార్యాలయం

మండల పరిషత్ కార్యాలయ అధికారుల గదిలో ఖాలీ కుర్చీలు

సమావేశానికి వెళ్లడంతో యాడికి మేజర్ పంచాయతీ ఈవో గది మూసివేత

యాడికి(తాడిపత్రి), జనవరి2, ప్రభాతవార్తః ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారుల్లో రోజు రోజుకు నిర్లక్ష్యం పెరిగిపోతోందని, ఎక్కడి నుంచో విధులకు వచ్చే ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని జనం గగ్గోలు పెడుతున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, డిప్యూటీ ఎంపీడీవో కార్యాలయం, ఎంపీడీవో సిబ్బంది కార్యాలయం, యాడికి మేజర్ పంచాయతీ కార్యాలయం పరిస్థితే ఇలా ఉంటే ఇక మారుమూల ఉండే గ్రామ సచివాలయాల పరిస్థితి ఎలా ఉంటుందో వేరే చెప్పక్కర లేదని జనం విమర్శలు గుప్పిస్తున్నారు. శు